ఓటే ప్రజాయుధం..


- వాల్ పెయింటింగ్స్, ఫ్లెక్సీలతో అవగాహన
- ప్రజలకు ఓటుపై చైతన్యం కలిగేలా చిత్రాలు
- ఆసక్తిగా తిలకిస్తున్న ప్రజలు





ఓటు హక్కు విలువ తెలిపేలా గోడలపై వేసిన పెయింటింగ్స్





సండే స్పెషల్

సత్తుపల్లిటౌన్: ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలియచేస్తూ.. ఓటే వజ్రాయుధమని చాటి చెబుతూ గీసిన చిత్రాలు ప్రజల్లో ఆసక్తిని పెంపొందిస్తున్నాయి. ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ పెంచడమే లక్ష్యంగా ఎన్నికల అధికారులు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో వాడవాడల ప్రధాన కూడలి ప్రాంతాల్లో సీ-విజిల్ యాప్‌పై అవగాహన కలిగేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో రాజకీయ పార్టీ నిబంధనలు అతిక్రమిస్తే పౌరులు స్పందించాలని.. ఈ ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని భరోసా కల్పిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం విశేషం.

చైతన్యం కలిగించేలా చిత్రాలు..

ఓటు హక్కు ప్రాధాన్యత వివరిస్తూ సత్తుపల్లిలోని ప్రభుత్వ బాలికల, బాలుర పాఠశాల, జూనియర్ కళా శాల జేవీఆర్ డిగ్రీ కళాశాలల వాల్స్‌పై ప్రభుత్వ ఎస్ బీఎస్ పాఠశాల విద్యార్థులు, జేవీఆర్ కళాశాల విద్యార్థులు, చిత్రకారులు గీసిన చిత్రాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దివ్యాంగులకు సైతం పోలింగ్ కేంద్రాల్లో కల్పించే సౌకర్యాలు, పోలింగ్ తేదీ వివరాలు, ఓటు వినియోగంపై సూక్తులు ఆసక్తి కలిగిస్తున్నాయి.

దోపిడీ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దించుతారు..



ముదిగొండ: కమలాపురం ప్రచారంలో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క



సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న సూర్య విక్రమాదిత్య, నాయకులు

ముదిగొండ: పదేళ్ల దోపిడీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దించుతారని మధిర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించగా.. భట్టిని పూలు చల్లుతూ.. మేళతాలాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో మధిర నియోజకవర్గ ప్రాతినిధ్యం ప్రధాన భూమిక పోషిస్తుందని, నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి సకల వసతులు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం వీస్తుందని, ఖమ్మం జిల్లాలో పదికి పది అసెంబ్లీ స్థానాలు గెలుస్తామని అన్నారు. ప్రకటించిన ఆరు గ్యారంటీలు డిక్లరేషన్‌లు అమలు చేస్తామన్నరు. ముదిగొండ మండలంలో శాశ్వత నీటి సమస్య పరిష్కార మార్గం చూపిస్తామని, పండ్రేగుపల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం న్యూలక్ష్మీపురం, ఖానాపురం, వనంవారికిష్టాపురం గ్రామాల్లోని పలు పార్టీల నుంచి భట్టి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, పలువురు నేతలు భట్టి ఎన్నికల ప్రచానికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కన్నయ్య, నాగయ్య, వరలక్ష్మి, భూబేశ్వరీ, డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌బాబు, రమేష్, ఎంపీటీసీ విజయ, ఆదినారాయణరెడ్డి, నాగేశ్వరరావు, దేవేంద్రం, లక్ష్మి, నాగలక్ష్మి, నాయకులు యలగొండస్వామి, అజ్గర్, రమేష్, అజయ్, భద్రారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బాబు రాంరెడ్డి, అంజయ్య, వీరబాబు, బిక్షం, వీరారెడ్డి, వినోద్, బుచ్చిరామయ్యలు పాల్గొన్నారు.

భట్టి గెలుపు కోరుతూ ప్రచారం

మధిర: భట్టి గెలుపు కోరుతూ.. సూర్య విక్రమాదిత్య మధిర మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు, తాజాగా విడుదల చేసిన మేనిఫెస్టోతో కాంగ్రెస్ విజయం ఖాయమైందన్నారు. ప్రచారానికి ముందు భట్టి గెలవాలని సాయిబాబా ఆలయంలో సూర్య విక్రమాదిత్య, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రచారంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లుతో పాటు హనుమంతరావు, సుధాకర్, కోనదని కుమార్, శ్రీను, వెంకటేశ్వర్లు, రంగా, రాజు, రమేష్, కోటేశ్వరరావు, టీవీవీ.రెడ్డి, విజయ్‌కుమార్, రాజేందర్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

22న వాహనాలకు వేలం

సత్తుపల్లి: సత్తుపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారా తరలిస్తు పట్టుబడిన రెండు ద్విచక్రవాహనాలు, ఆటోను ఈ నెల 22న ఉదయం 10 గంటలకు స్థానిక స్టేషన్‌లో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ వి.రాజశేఖర్ శనివారం తెలిపారు.

రక్తదాన శిబిరం విజయవంతం



రక్తదాతలకు సర్టిఫికెట్ అందజేస్తున్న వీరభద్రరావు

వైరా: మార్పు స్వచ్ఛంద సంస్థ వైరా ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల కోసం శనివారం వైరాలోని వాసవీ కల్యాణ మండపంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు మల్లెంపాటి వీరభద్రరావు ప్రారంభించారు. ఈ శిబిరానికి పలు గ్రామాలకు చెందిన యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, సత్యనారాయణ, నాగరాణి, అఫ్రీన్, మధులత, వినోద్, వీణాకుమారి, సుధీర్, నరేష్, సాయి ప్రశాంత్, రఘు, సురేష్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



స్వామి విగ్రహంతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు, భక్తులు

మధిర: పట్టణంలోని లడక్‌బజార్ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో మల్లాది వాసు – సవిత దంపతుల ఆధ్వర్యాన గణపతి హోమం జరిపించగా, శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో మాదిరి ఉదయాస్తమాన పూజలు, స్వామి విగ్రహంతో ఆలయ ప్రదక్షిణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శబరి దినేశ్, అర్చకులు కుమార్, మధుతో పాటు పెద్దసంఖ్యలో మాలధారులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు ప్రారంభం



తాగునీటి బోరును ప్రారంభిస్తున్న సర్పంచ్ సుజాత

చింతకాని: మండల పరిధిలోని కొదుమూరు గ్రామంలో గల హిందూ శ్మశానవాటికలో గ్రామానికి చెందిన వేముల వెంకట్రామయ్య జ్ఞాపకార్థం కుమారుడు సతీశ్ ఏర్పాటు చేసిన తాగునీటి బోరును సర్పంచ్ నక్కనబోయిన సుజాత శనివారం ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు సతీశ్‌ను అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈశ్వరాచారి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు



తల్లాడ: నూతనకల్ ప్రచారంలో ఎమ్మెల్యే సండ్ర, ఎంపీ బండి, సంభాని తదితరులు



ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తల్లాడ: కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మొద్దని సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ.. యాభైఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ రాష్ట్రానికి ఏం చేసిందని ప్రశ్నించారు? ప్రతీ ఒక్కరు కారుగుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. తాను గెలిచిన వెంటనే వచ్చే క్రిస్మస్‌కే దళితబంధు ఇస్తానన్నారు. అనంతరం ఎంపీ బండి పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ.. సండ్రను గెలిపిస్తే మీ సమస్యలన్నీ పరిష్కారం చేసే భాద్యత తాను తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్రకు టీపీపీ నాయకులు మద్దతు తెలిపి ప్రచారంలో పాల్గొన్నారు. సండ్రకే మా ఓటు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, కొండూరి సుధాకర్, ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ ప్రమీల, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరమోహన్‌రెడ్డి, భద్రరాజు, వెంకట్‌లాల్, చలపతి, శ్రీనివాసరావు, వీరభద్రరావు, కృష్ణార్జున్‌రావు, అర్జున్‌రావు, శ్రీను, కోటిరెడ్డి, శివారెడ్డి, సీతారామిరెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సండ్రను గెలిపించండి..

కల్లూరురూరల్: ఎమ్మెల్యే సండ్రను గెలిపించాలని సండ్ర కుమారులు, ముస్లిం మతపెద్దలు విస్తృత ప్రచారం నిర్వహించారు. శనివారం మండలంలోని చెన్నూరులో సండ్ర కుమారులు భార్గవ్, తేజ ప్రచారం చేపట్టరు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ మసీదు అధ్యక్షుడు షేక్ ఇమాం, మండల కమిటీ అధ్యక్షుడు సయ్యద్‌అలీ, జెడ్పీకోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, కమ్లి, రవూఫ్, జానీ, నవాబ్, ఇషాక్, జానిమియా, యాఖుబ్‌ఖాన్, అఫ్రోజ్, పాలెపు రామారావు, ఉపసర్పంచ్ రాధ, ఎంపీటీసీ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు అప్పారావు, వెంకటకృష్ణ, వెంకటేశ్వరావు, రవి, పిచ్చిరెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



కారేపల్లి హైస్కూల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకులు



తల్లాడలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్ఓ అశోక్ చక్రవర్తి

కారేపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను వైరా, మధిర నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకుడు కానారామ్ శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని విద్యుత్, తాగునీరు, ఇతర వసతులపై ఆరా తీశాక పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే ఆవరణలో రెండు కన్నా ఎక్కువ పోలింగ్ బూత్‌లు ఉంటే వాటిపై పెద్ద అక్షరాలతో నంబర్లు రాయాలని, ఓటరు స్లిప్పులు పంచేటప్పుడు ఓటర్లకు పోలింగ్ నంబర్లు తెలపాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎస్సై పుష్పాల రామారావు, ఆర్ఐ రామారావు తదితరులు ఉన్నారు.

తల్లాడ మండలంలో..

తలాడ: మండలంలోని గోపాలపేట, అన్నారుగూడెం, తల్లాడ, గొల్లగూడెం, మంగాపురం, కలకొడిమ, కుర్నవల్లి, బస్వాపురం, రామానుజవరం గ్రామాల్లో సత్తుపల్లి రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలు అందులో కల్పించిన మౌలిక సదుపాయాలు, ఓటరు స్లిప్పుల పంపిణీని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆర్ఓ వెంట తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్రీదేవి, ఏఓ తాజుద్దీన్, ఏఈ అశోక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సింధూజ పాల్గొన్నారు.

ముదిగొండ మండలంలో..

ముదిగొండ: మండలంలోని ముదిగొండ, వెంకటాపురం, గోకినేపల్లి, యడవల్లి, న్యూలక్ష్మీపురం, పండ్రేగుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ అశోక్, తహసీల్దార్ రామారావు, ఎంపీఓ సూర్యనారాయణలు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలోని వసతులు, గోడపై రాసిన రాతలు, ఓటరు స్లిప్పుల పంపిణీని పరిశీలించారు. ఈనేపథ్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

కొణిజర్ల: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ గెలుపు కోరుతూ.. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో రోడ్డుషో నిర్వహించి ప్రచారం చేశారు. ఈ నెల 21న సీఎం కేసీఆర్ వైరాలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్, జెడ్పీటీసీ కవిత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చిరంజీవి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదరించాలి..

చింతకాని: దళితులందరూ బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని జెడ్పీ చైర్మన్, మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్‌రాజ్ సమక్షంలో వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ హనుమంతురావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

వేంసూరు/కల్లూరురూరల్: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రగమయి తెలిపారు. శనివారం వేంసూరు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా.. రగమయి అనుచరులు కల్లూరు మండలాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, సోమిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరావు, నాయకులు నందానాయక్, ఉపసర్పంచ్ సూరా నాయక్, వీరన్న, వీరూ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి సుడిగాలి పర్యటన..

కొణిజర్ల: కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను గెలిపించాలని వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మొదట కొణిజర్లలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొణిజర్ల సర్పంచ్ సూరంపలి రామారావుతో కలిసి స్థానిక కోదండ రామాలయంలో పూజలు చేశారు. ఈ పర్యటనలో ఆయనకు టీడీపీ, సీపీఐ నాయకులు సంఘీభావం ప్రకటించి ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పార్టీ గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల ఎంపీపీ మధు, నాయకులు నారాయణరావు, పుల్లయ్య, మోష, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో పేదల ప్రాతినిధ్యం ఉండాలి..

కారేపల్లి: అసెంబ్లీలో పేదల ప్రాతినిధ్యం ఉండాలని, పేదల పక్షాన నిలిచే సీపీఎం అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. వైరా నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం గెలుపు కోసం శనివారం కారేపల్లి మండలంలో పలు గ్రామాల్లో మోటారు సైకిల్ ర్యాలీగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు మద్దతు తెలిపారు. అదే విధంగా ఉసిరికాయలపల్లిలో సర్పంచ్ భస్సీలాల్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకుడు మూడు శోభన్, జిల్లా కమిటీ సభ్యుడు మెరుగు సత్యనారాయణ, నాగేశ్వరరావు, మండల కార్యదర్శి నరేంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించండి..

ఎర్రుపాలెం: ప్రజా సమస్యలపై పోరాడే మధిర నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు కోరారు. శనివారం మండలంలోని కొత్త గోపవరం, గుంటుపల్లి గోపవరం, భీమవరం, అయ్యవారిగూడెం, రాజులదేవురపాడు, మామునూరు, బనిగండ్లపాడు తదితర గ్రామాల్లో సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు వంగూరి రాములు, మండల కార్యదర్శి వీరయ్య, నాయకులు కోటేశ్వరరావు, జోగయ్య, వెంకట్రామయ్య, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.


గురుకుల పాఠశాలలో వార్షిక తనిఖీ



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న నోడల్ అధికారి పుల్లయ్య

బోనకల్: మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల పాఠశాలలో శనివారం వార్షిక తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబోధన, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల సామర్థ్యాలు, రికార్డులను సబ్జెక్ట్‌ల వారీగా పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి పాఠశాల పనితీరుపై చర్చించారు. ఈక్రమంలో మంచి ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి దామాల పుల్లయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతి, ఉపాధ్యాయులు సీతారామారావు, రమేష్‌కుమార్, పుల్లారావు, శ్రీనివాసరావు, బేబీ, కమలాకర్, నాగమహేశ్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మరోమారు అధికారం ఇవ్వొద్దు..



ఎన్నికల వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కారేపల్లి: ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌కు అధికారాన్ని కట్టబెట్టవద్దని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అశోక్ అన్నారు. శనివారం కారేపల్లిలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సందీప్, నాయకులు తేజ, భాస్కర్, వీరన్న, సత్తిరెడ్డి, సరోజని, అనసూర్య, సక్రు, పాపారావు, రంగ్యా,బాలు, నాగేశ్వరావదు, రాములురాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటింగ్



మాట్లాడుతున్న ఆర్ఓ సత్యప్రసాద్

వైరా: సాధారణ ఎన్నికల నేపథ్యాన దివ్యాంగులు, 80 ఏళ్ల పైబడిన వృద్ధులకు ఎన్నికల కమిషన్ ఇంటి వద్దే ఓటు వేసేలా అవకాశం కల్పించిందని, అందుకు పోలింగ్ సిబ్బంది పూర్తి స్థాయిలో నిబంధనలు పాటించాలని వైరా ఆర్ఓ సత్యప్రసాద్ అన్నారు. శనివారం వైరా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దివ్యాంగులకు ఓటు వేయించే సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి శిక్షణ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటి వద్దకు బ్యాలెట్ తీసుకుని వెళ్లేటప్పుడు తప్పకుండా పోలీస్ సిబ్బంది ఉండాలని, ఆ సమయాన ఎటువంటి ఫొటో, వీడియో తీయకుండా ఓటరకు పూర్తిస్థాయిలో బ్యాలెట్ అందించి కుటుంబ సభ్యులు ఎవరూ సమీపంలో లేకుండా చేసి ఓటు వేసేలా చూడాలన్నారు. తర్వాత ఈ బ్యాలెట్‌ను కవర్‌లో సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయంలోని పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో వేయాలని సూచించారు. ఈ నెల 21 నుంచి ఆ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట తహసీల్దార్ కేవీ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఓటు హక్కు వినియోగంపై కళాజాతా

తల్లాడ: తల్లాడ మండలకేంద్రంలో ఓటు హక్కు వినియోగం, ఓటు ప్రాముఖ్యతపై సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యాన టీఎస్ఎస్ కళాబృందం వారిచే శనివారం కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ ఎస్సీకాలనీ, శివాలయం సెంటర్, నారాయణపురం గ్రామాల్లో ఓటు హక్కుపై తెలంగాణ సాంస్కృతిక సారథి నలగాటి సుధాకర్‌రావు ఆధ్వర్యాన వివిధ కళా ప్రదర్శనలిచ్చారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య దేశంలో ఓటును అమ్ముకోకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఉమాతో పాటు కళాకారులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

కాంగ్రెస్ పార్టీలో చేరిక

కొణిజర్ల/వైరారూరల్: కొణిజర్ల మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. తీగలబంజర మాజీ సర్పంచ్ కొలిపాక కమలమ్మ, నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు, గుర్రం వెంకటే శ్వర్లు, గుంటి రత్నప్రసాద్, గుండ్ల రాంబాబుల నేతృత్వంలో పలు కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేశారు. అనంతరం ఖమ్మంలోని తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి మద్దతు ప్రకటించారు. అదే విధంగా వైరారూరల్ మండలంలోని రెబ్బవరం గ్రామంలో శుక్రవారం రాత్రి రాష్ట్ర కిసాన్ ఖేత్ ఉపాధ్యక్షుడు దాసరి దానియేలు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి సుమారు 135 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాలు. పార్టీలో చేరిన వారికి జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మార్క్‌ఫెడ్ మాజీ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌లు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పిట్టల కొండలరావు, తిరుమలదాసు వెంకటేశ్వర్లు, పిట్టల అంజయ్య, బండి పెద్ద తిరుపయ్య, కరెంట్ సైదులు, మాదాసు వెంకట రాములు, స్వరాజ్యం, వేల్పుల సైదమ్మ తదితరులు ఉన్నారు.

అధికారంలోకి రావడం ఖాయం

తల్లాడ: రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తల్లాడలో శనివారం రాయల రాము ఆధ్వర్యంలో పలువురు ఇతర పార్టీల నుంచి తుమ్మల, పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ రాయల రామును అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ మెంబర్ లోకేష్ యాదవ్, దిరిశాల నరసింహారావు, కాపాసుధాకర్, రామారావు, రామలక్ష్మన్, క్రిష్ణ, శ్రీనివాసరావు, రమేష్, రమణ పాల్గొన్నారు.